నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## గ్రీన్ నోబెల్

అడవులు, గిరిజన హక్కుల కార్యకర్త అలోక్ శుక్లా ఈ ఏడాదికి ప్రతిష్ఠాత్మక గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ పురస్కారానికి ఏప్రిల్ 29న ఎంపికయ్యారు. 'ఛత్తీస్‌గఢ్ బచావో ఆందోళన్ సమితి' కన్వీనర్ అయిన ఆయన పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 4.45 లక్షల ఎకరాల్లో వ్యాపించి ఉన్న హస్దియో అడవుల్లో గనుల తవ్వకం జరగకుండా నిరోధించి జీవ వైవిధ్యానికి తోడ్పడినందుకు ఈ పురస్కారం దక్కింది. గ్రీన్ నోబెల్‌గా పిలిచే ఈ పురస్కారాన్ని క్షేత్రస్థాయిలో పని చేసే పర్యావరణ ఉద్యమకారులకు అందజేస్తారు. కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో ప్రధాన కేంద్రంగా గోల్డ్‌మన్ ఎన్విరాన్‌మెంటల్ ఫౌండేషన్ పని చేస్తుంది. దీన్ని 1989లో రిచర్డ్, రోడా గోల్డ్‌మన్ స్థాపించారు.

# తెలంగాణ రాష్ట్రంలో భారజల కర్మాగారం ఎక్కడ ఉంది?

1. కింది వాటిలో సరికానిదాన్ని గుర్తించండి?
1) హిమాచల్ పర్వతాలు సతతహరిత, శృంగాకార అడవులకు ప్రసిద్ధి చెందినవి
2) శివాలిక్ శ్రేణులు గ్రానైట్, నీస్ వంటి శిలలతో ఏర్పడ్డాయి
3) శివాలిక్ శ్రేణుల సగటు మీటర్ నుంచి 1500 మీటర్లు
4) శివాలిక్ కొండలపై అయన రేఖ మండల తేమతో కూడిన ఆకురాల్చే అరణ్యాలు విస్తరించి ఉన్నాయి

2. కృష్ణా, గంగా, చీనాబ్, జీలం నదులు ఏ పర్వత శ్రేణిని ఖండించుకుంటూ కశ్మీర్‌లో ప్రవేశిస్తున్నాయి
1) కారకోరం 2) హిమాద్రి
3) పీర్‌పంజాల్ 4) శివాలిక్

3. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?
ఎ. హిమాచల్ పర్వత శ్రేణులను నిమ్న హిమాలయాలు అని పిలుస్తారు
బి. వేసవి విడిదులకు ప్రసిద్ధి చెందినవి హిమాద్రి శ్రేణులు
సి. హిమాచల్ పర్వతాల సగటు ఎత్తు సుమారు 4500 మీ.
1) ఎ, బి 2) ఎ, సి 3) బి, సి 4) ఎ, బి, సి

4. మాక్‌డోక్ లోయ ఏ రాష్ట్రంలో ఉంది?
1) అసోం 2) మేఘాలయ
3) ఉత్తరాఖండ్ 4) జమ్మూకశ్మీర్

5. కింది వాటిని జతపర్చండి.
1. లుషాయి కొండలు ఎ. మేఘాలయ
2. పాట్‌కాయ్ బమ్ కొండలు బి. మిజోరం
3. మికిర్ కిండలు సి. అరుణాచలప్రదేశ్
4. జయంతియా కొండలు డి. అసోం
1) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
2) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
3) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
4) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి

6. కింది వాటిలో సరికాని జత ఏది?
1) పాట్లీడూన్- ఉత్తరాఖండ్
2) కచార్ కొండలు- అసోం
3) కొట్లీడూన్- ఉత్తరప్రదేశ్
4) డాప్లాకొండలు- అరుణాచల్‌ప్రదేశ్

7. ప్రతిపాదన (ఏ): శివాలిక్ పర్వత ప్రాంతాల్లో భూకంపాలు సంభవించడం, కొండచరియలు విరిగిపడటం మొదలైన వాటికి అవకాశం ఎక్కువ
కారణం (ఆర్): శివాలిక్ పర్వత శ్రేణులు మిగతా శ్రేణుల కంటే అతి తక్కువ వయస్సు కలిగినవి
సరైనదాన్ని గుర్తించండి?
1) ఏ, ఆర్ సరైనవి, ఆర్ ఏ కు సరైన వివరణ
2) ఏ, ఆర్ సరైనవి, ఆర్ ఏ కు సరైన వివరణ కాదు
3) ఏ నిజం, ఆర్ తప్పు 4) ఏ తప్పు, ఆర్ నిజం

8. డూన్ లు ఏ పర్వత శ్రేణుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) హిమాద్రి, శివాలిక్ 2) హిమాద్రి, హిమాచల్




3) హిమాచల్, కారకోరం 4) హిమాచల్, శివాలిక్

9. కింది వాటిలో సరికాని జత ఏది?
1) నాగటిబ్బ- ఉత్తరాఖండ్
2) కాలింగ్‌పాంగ్- పశ్చిమబెంగాల్
3) మహాభారత్ పర్వతశ్రేణి- ఉత్తరప్రదేశ్
4) ధర్మశాల- హిమాచల్‌ప్రదేశ్

10. అరకాన్ యోమా పర్వతాలు ఏ దేశంలో విస్తరించి ఉన్నాయి?
1) నేపాల్ 2) భారత్
3) భూటాన్ 4) మయన్మార్

11. కింది వాటిలో హిమాద్రి శ్రేణుల్లో లేని శిఖరం ఏది?
1) మకాలు 2) K..2
3) ధవళగిరి 4) కంచనజంగ

12. కింది వాటిని దక్షిణం నుంచి ఉత్తరానికి అమర్చండి?
1) హిమాచల్ శ్రేణులు, ట్రాన్స్ హిమాలయాలు, హిమాద్రి, శివాలిక్
2) ట్రాన్స్‌హిమాలయాలు, హిమాచల్ శ్రేణులు, శివాలిక్, హిమాద్రి
3) ట్రాన్స్ హిమాలయాలు, హిమాద్రి, హిమాచల్ శ్రేణులు, శివాలిక్
4) శివాలిక్, హిమాచల్, హిమాద్రి, ట్రాన్స్ హిమాలయాలు

13. కింది వాటిని జతపర్చండి.
1. చెర్రీబ్లాసమ్స్ ఎ. అసోం
2. కాలాబైశాఖీలు బి. కర్ణాటక
3. అంధీలు సి. పశ్చిమబెంగాల్
4. టీ షవర్స్ డి. ఉత్తరప్రదేశ్
1) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

14. కింది వాటిలో సరికానిది ఏది?
1) నల్లరేగడి నేలలను రేగూర్ నేలలు అని పిలుస్తారు
2) ఇవి గాలి పారేటట్లుగా ఉంటాయి
3) ఎర్రనేలలో సున్నపురాయి, ఫ్రీ కార్బొనేట్లు లోపించి ఉంటాయి
4) ఎర్రనేలలను కొన్ని ప్రదేశాల్లో దుబ్బ నేలలు అని పిలుస్తారు

15. సముద్ర పోటు ప్రాంతాల్లో పెరిగే ముఖ్యమైన చెట్టు?
1) సుందరి 2) సాల్ 3) చిర్ 4) టేకు

16. ఒక ప్రాంత సహజ వృక్ష సంపద విస్తరణను ప్రభావితం చేసే అంశాలు ఏవి?
ఎ. ఉష్ణోగ్రత బి. పవనాలు
సి. వర్షపాతం డి. నేలలు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

17. కింది వాటిని జతపర్చండి.

| పథకం | ప్రవేశ పెట్టిన |
|---|---|
| 1. టీఎస్ ఐ పాస్ | ఎ. 2015, జనవరి 1 |
| 2. షీ టీం | బి. 2014, అక్టోబర్ 2 |
| 3. ఆరోగ్య లక్ష్మి | సి. 2014, జూన్ 12 |
| 4. హరితహారం | డి. 2015, జూలై 3 |
| 5. షాదీ ముబారక్ | ఇ. 2015, ఏప్రిల్ 1 |

1) 1-సి, 2-ఇ, 3-ఎ, 4-డి, 5-బి
2) 1-ఇ, 2-ఎ, 3-బి, 4-సి, 5-డి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
4) 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ

18. భారతదేశానికి మొదటిసారి వలస వచ్చిన జాతి అని ఎవరిని పేర్కొంటారు?
1) నీగ్రోయిడ్ 2) కాకసాయిడ్
3) మంగోలాయిడ్ 4) ఆస్ట్రలాయిడ్

19. మేఘాలయ ప్రత్యేక గిరిజన రాష్ట్రం. అయితే ఆ రాష్ట్రంలో కింది వాటిలో నివసించే గిరిజన సముదాయాలు ఏవి?
1) ఖాసీలు, ఉషరీలు, లఖీర్లు
2) ఖాసీలు, గారోలు, జయంతియాలు
3) జయంతియాలు, గారోలు, కుర్సీలు
4) గారోలు, షాంగులు, హోమ్‌లు

20. కింది వాటిని పరిశీలించండి.
ప్రతిపాదన (ఏ): రుతుపవన ప్రాంతాల్లో పెరిగే వృక్షజాతులు వేసవి కాలంలో ఆకులను రాలుస్తాయి
కారణం (ఆర్): ఉష్ణమండల ప్రాంతాల్లో పెరిగే వృక్షజాతులు వేసవిలో బాష్పోత్సేక ప్రక్రియను నియంత్రించడానికి వాటి ఆకులను రాలుస్తాయి
1) ఏ, ఆర్ నిజం. ఏ కు ఆర్ సరైన వివరణ
2) ఏ, ఆర్ నిజం. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఏ నిజం, ఆర్ నిజం కాదు
4) ఏ నిజం కాదు, ఆర్ నిజం

21. ప్రపంచ మొత్తం జనాభాలో హిందూ మత జనాభా ఎంత శాతం ఉంది?
1) 5 2) 10 3) 15 4) 20

22. భారతీయులు ప్రధానంగా ఏ వర్గానికి ఎక్కువగా చెందుతారు?
1) కాకసాయిడ్ 2) నీగ్రిటాయిట్
3) ప్రోటోఆస్ట్రలాయిడ్స్ 4) మంగోలాయిడ్స్

23. ద్రవిడియన్స్‌గా పిలిచే జాతి?
1) మెడిటేరినియన్ 2) బ్రాకిసెఫాలిస్
3) నీగ్రిటోలు 4) నార్డిక్స్

24. శాతం పరంగా హిందూ జనాభా అధికంగా గల రాష్ట్రం?
1) ఉత్తరప్రదేశ్ 2) హిమాచల్‌ప్రదేశ్
3) మిజోరం 4) మధ్యప్రదేశ్

25. 2011 జనాభా లెక్కల మస్కట్ ఏది?
1) మహిళా ఉపాధ్యాయురాలు 2) టెడ్డిబేర్
3) తల్లి చేతిలో ఉన్న శిశువు
4) సహాయం చేస్తూ ఉన్నట్లు తెలిపే చేతి చిహ్నం

26. నేషనల్ రైల్వే మ్యూజియం ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ముంబయి
3) చెన్నై 4) కోల్‌కతా

27. సింద్రీ అనే ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
1) ఎరువుల కర్మాగారం
2) అల్యూమినియం కర్మాగారం
3) సిమెంట్ కర్మాగారం 4) కాగితం కర్మాగారం

28. భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యత గల నూలు వస్త్ర పరిశ్రమలు గల ప్రాంతం కింది వాటిలో ఏది?
1) భోపాల్-గ్వాలియర్ 2) కాన్పూర్- లక్నో
3) బొంబాయి- అహ్మదాబాద్
4) హైదరాబాద్- గుల్బర్గా

29. కింది వాటిని జతపర్చండి.

| గనుల ప్రాంతం | ఖనిజలాలు |
|---|---|
| 1. మలాంజ్‌ఖండ్ | ఎ. బొగ్గు |
| 2. కుద్రేముఖ్ | బి. కాపర్ |
| 3. కోర్బా | సి. ఇనుప ధాతువు |
| 4. జాదుగూడ | డి. యురేనియం |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
3) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

30. తెలంగాణ రాష్ట్రంలో భారజల కర్మాగారం ఎక్కడ ఉంది?
1) కొత్తగూడెం 2) మణుగూరు
3) నిర్మల్ 4) పాల్వంచ

31. అల్ట్రా మెగాపవర్ ప్లాంట్ అంటే?
1) 1000 మె.వా. గల ప్రాజెక్ట్
2) 4000 మె.వా. గల కంటే ఎక్కువ గల ప్రాజెక్ట్
3) 1000 మె.వా. కంటే తక్కువ గల ప్రాజెక్ట్
4) 4000 మె.వా. గల ప్రాజెక్ట్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2, | 2-3, | 3-2, | 4-2, | 5-3, |
| 6-3, | 7-1, | 8-4, | 9-3, | 10-4, |
| 11-2, | 12-3, | 13-4, | 14-2, | 15-1, |
| 16-3, | 17-1, | 18-1, | 19-2, | 20-1, |
| 21-3, | 22-1, | 23-1, | 24-2, | 25-1, |
| 26-1, | 27-1, | 28-3, | 29-3, | 30-2, |
| 31-2. | | | | |

---

1. కింది ప్రవచనాలను పరిశీలించండి?
1. పశ్చిమ తీరమైదానంతో పోలిస్తే తూర్పు తీర మైదానం వెడల్పుగా ఉంది
2. కృష్ణా-గోదావరి నదుల మధ్య తూర్పు తీర మైదానం ఎక్కువ వెడల్పుగా ఉంది
3. తూర్పు తీర మైదానం ఒక ఉద్భృతం (Up liftment) చెందే మైదానమైనందున దీని వెడల్పు విస్తరించి ఉంది
సరైనదాన్ని గుర్తించండి?
ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3 4) 1, 3

2. థార్ ఎడారికి సంబంధించి కింది ప్రవచనాలను పరిశీలించండి?
1. ఇది దేశ వాయవ్య ప్రాంతాల్లో 2 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంలో ఉంది.
2. రాజస్థాన్ దక్షిణ పంజాబ్, దక్షిణ హర్యానా, ఉత్తర గుజరాత్ రాష్ట్రాల్లో విస్తరించి ఉంది
3. థార్ ఎడారి అనేది ఒక ఎర్గ్ స్థలాకృతి సరైనది గుర్తించండి?
ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 3 డి) 1, 2, 3

3. కింది వాటిలో సరికానిది గుర్తించండి?
ఎ) టెరాయ్-బృహత్ మైదానంలో చిత్తడి నేలలు
బి) బాబర్-శివాలిక్ శ్రేణుల పాదాల వెంట ఉన్న గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర ప్రాంతం
సి) ఖాదర్-కొత్త ఒండ్రు మట్టి నేలలు
డి) భంగర్-కొత్త ఒండ్రు మట్టి నేలలు

4. దక్కన్ నాపలు (దక్కన్ పఠభూమి) ఏ శిలలతో ఏర్పడ్డాయి?
ఎ) గ్రాఫైట్ బి) గాబ్రో సి) బసాల్ట్ డి) క్వార్ట్జ

5. భూ విజ్ఞాన పరంగా షిల్లాంగ్ పీఠభూమి ఏ నైసర్గిక విభాగంలో భాగం?
ఎ) హిమాలయాలు బి) బృహత్ మైదానం
సి) ద్వీపకల్ప పీఠభూమి డి) తీర మైదానాలు

6. ఈశాన్య రుతుపవనాలను అడ్డగించి తమిళనాడుకు వర్షపాతాన్ని కలుగజేయడంలో ప్రధాన పాత్ర వహించే భౌగోళిక అంశం?
1) నీలగిరి కొండలు బి) జింజి కొండలు
సి) రంగన్ జిలై కొండలు డి) షెవరాయ్ కొండలు

7. భారతదేశంలో అక్టోబర్ నెలలో ఏ ప్రాంతంలో వాతావరణం వేడిగా, ఉక్కగా ఉంటుంది?
ఎ) రాజస్థాన్ బి) మధ్య భారతదేశం
సి) కోరమండల్ మైదానం డి) బెంగాల్ మైదానం

8. కింది ప్రవచనాలను పరిశీలించండి.
1. ఆరావళి పర్వతాలు రుతుపవనాలు కదిలే దిశకు సమాంతరంగా ఉండటం
2. రుతుపవనాలు రాజస్థాన్ భూభాగం చేరే సమయానికి అందులో తేమ శాతం తగ్గిపోవడం
సరైనది గుర్తించండి.
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు

9. హేలీ సిద్ధాంతం ప్రకారం నైరుతి రుతుపవనాలు ఏ స్థానిక పవనాల కోవకు చెందుతాయి?
ఎ) భూ పవనాలు బి) సముద్ర పవనాలు
సి) పర్వత పవనాలు డి) లోయపవనాలు

10. భారతదేశంలో కరువులు, వరదలు ఒక సాధారణ వాతావరణ ప్రక్రియలా ఉన్నాయి కారణం?
ఎ) దేశ భూభాగంలో సంవత్సరానికి, సంవత్సరానికి మధ్య రుతు విచలనం ఎక్కువ
బి) దేశ భూభాగం ఎక్కువ విస్తృతిని కలిగి ఉండటం
సి) దేశంలో వర్షాచ్ఛాయ ప్రాంతాలు ఎక్కువ
డి) అన్ని సరైనవీ

11. బ్రహ్మపుత్ర నదీలోయ శీతోష్ణస్థితికి సంబంధించి కింది ప్రవచనాలను పరిశీలించండి.
1. ఈ ప్రాంతంలో సంభవించే వర్షపాతం పర్వతీయ రకానికి చెందినది
2. రుతువును అనుసరించి పీడనా వ్యవస్థలో మార్పులు ఒకదాని తర్వాత ఒకటి సంభవస్తూ ఉంటాయి
3. పర్వత, లోయ పవనాల ప్రభావం ఎక్కువ ఉంటుంది
4. వేడి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది
వీటిలో నిజమైన వాటిని గుర్తించండి?
ఎ) 1, 2 బి) 2, 3, 4 సి) 1, 2, 3 డి) 1, 3, 4

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-బి, | 2-డి, | 3-డి, | 4-సి, | 5-సి, |
| 6-డి, | 7-డి, | 8-సి, | 9-బి, | 10-ఎ, |
| 11-సి. | | | | |

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్, 9966330068

